విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 09, సెప్టెంబరు -2024 4 పేజీలు

ఎంపీ వేమిరెడ్డికి సీఎం అభినందనలు ముఖ్యమంత్రి

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు ఇటీవల భారీ వరదలతో అతలాకుతలమై అల్లాడుతున్న బాధితుల సహాయార్థం కోటి రూపాయల విరాళం అందించిన విషయం తెలిసిందే. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి కోటి రూపాయలు చెక్కును అందించారు. ఈ నేపథ్యంలో ఆదివారం సీఎం నారా చంద్రబాబు నాయుడు విరాళం అందించిన వేమిరెడ్డిని అభినందిస్తూ ప్రత్యేక లేఖను విడుదల చేశారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అందించిన సహాయం రాష్ట్ర పునరుద్ధరణకు ముఖ్యంగా వరద బాధితులకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. "ముఖ్యమంత్రి సహాయనిధికి మీరుఅందించినఉదారసహకారాన్ని హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను.కష్టాల్లో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లా ప్రజలు భారీ వరదలతో తీవ్రంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో మీరు అందించిన విరాళం బాధితులకు ఉపయోగ పడుతుందని నేను ఖచ్చితంగా చెబుతున్నాను. వరదల వల్ల కలిగిన బాధను తగ్గించడానికి మీ మద్దతును అందించినందుకు మరోసారి మీకుధన్యవాదాలుతెలియ జేస్తున్నాను" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖలో పేర్కొన్నారు.

డాక్టర్ బింధుమీనన్ ఫౌండేషన్ సేవలు భేష్

నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రశంస

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నిరుపేద ప్రజ లకు న్యూరాలజీ వైద్య సేవలను ఉచితంగా అందజేస్తూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన డాక్టర్ బింధు మీనన్ ఫౌండేషన్ 11 సంవత్సరాలుపూర్తి చేసుకొంది. 12వ పడిలోకి అడుగుపెట్టింది. ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ బింధు మీనన్ ఆధ్వర్యంలో నిర్విఘ్నంగా వైద్య సేవలు కొనసాగుతున్నాయి. 12వసంవత్స రంలోకి అడుగు పెట్టిన సందర్భంగా డాక్టర్ బింధు మీనన్ ఆధ్వర్యంలో నెల్లూరు రామ్మూర్తి నగర్‌లోని వారి కార్యాలయంలో వార్షికోత్సవ సభను ఆదివారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి జిల్లా కలెక్టర్ ఆనంద్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభిం చారు. అనంతరం ఫౌండేషన్ సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య భద్రత విషయంలో ఫౌండేషన్ పేరుతో డాక్టర్ బింధు మీనన్చేస్తున్న సేవలను కలెక్టర్ కొనియాడారు. డాక్టర్ బింధు మీనన్ను ఇతర వైద్యులు కూడా ఆదర్శంగా తీసుకుని సొంత లాభం కొంత వదులుకొని, పొరుగు వారికి సాయపడేలా ముందుకు సాగాలన్నారు. ఆమె చేస్తున్న ఉచిత వైద్య సేవలే ఆమెను అంతర్జాతీయ స్థాయిలో నెలబెట్టాయని ప్రశంసించారు. అనంతరం డాక్టర్ బింధు మీనన్ ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ బింధు మీనన్ మాట్లాడారు. నరాలకు సంభందించిన సమస్యలు, వ్యాధులపై ప్రజల్లో

2

బెజవాడకు బాసటగా..నెల్లూరు కమిషనర్ అక్కడే తిష్ట, పారిశుధ్యానికి పెద్దపీట

వరద బాధితులకు ఆహారం, వసతులు సమకూర్చడంలో సక్సెస్..నెల్లూరు కమిషనర్ సూర్యతేజకు సర్వత్రా ప్రశంసలు

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ : రాష్ట్రంలో ఎక్కడ విపత్తు సంభవించినా ఆదుకోవడంలో నెల్లూరు అధికారులు ముందుం టారు. ముఖ్యంగా నెల్లూరు కార్పొరేషన్ అధికారులు సిబ్బంది పని తీరు ప్రశంసాత్మకంగా ఉంటుంది. విజయవాడలో భారీ వరదలు ముంచెత్తాయి. ఈ వరదల్లో బెజవాడ నగరం తీవ్రంగా నష్ట పోయింది. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేసింది. విజయవాడ కార్పొరేషన్ పరిధిలో తీవ్రంగా నష్టపోయిన ప్రాంతాలకు సహాయక చర్యల కోసం ఐఏఎస్ అధికారులను నియమించారు. ఈ క్రమంలో నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజకు విజయవాడ లోని 61వ డివిజన్ కేటాయించారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ ఆదేశాలతో రంగంలోకి దిగిన కమిషనర్ సూర్య తేజ విజయవాడలో కూడా అత్యుత్తమ పనితీరును కనబరిచి అందరి ప్రశంసలు అందుకుం టున్నారు. నెల్లూరు నుంచి రెండు దఫాలుగా పారిశుద్ధ్య కార్మి కులను విజయవాడకు తరలించారు. అదేవిధంగా నీళ్ల ట్యాంకర్లు, వరద నీటిని తోడేసేందుకు ఆయిల్ ఇంజన్లు నెల్లూరు నుంచే విజయవాడకు తరలించారు. కమిషనర్ సూర్య తేజ పక్కా ప్రణా ళికతో తనకు కేటాయించిన 61వ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగించారు. గత ఆరు రోజులుగా కమిషనర్ సూర్య తేజ విజయవాడలోనే తిష్ట వేశారు. అందరూ అధికారులను సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు కొనసాగించారు.

పారిశుధ్యంపై ప్రధాన దృష్టి :కమిషనర్ సూర్య తేజ ప్రధానంగా పారిశుధ్యం పై దృష్టి సారించారు. బురదమయమైన ప్రాంతాలను ఆయన దగ్గరుండి శుభ్రం చేయించడం విశేషం. ఎప్పటికప్పుడు వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ అధికారులు పారిశుద్ధ్య కార్మికులకు తగిన సూచనలు ఇస్తూ వరద సహాయ చర్యలు ముమ్మరం చేశారు. కమిషనర్ సూర్యతేజ పనితీరుపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

వరద ప్రాంతాలలో పూర్తిస్థాయి పారిశుద్ధ్య నిర్వహణ : కమిషనర్

వరద ముంపునకు గురైన విజయవాడను పూర్వస్థితికి తెచ్చేందుకు ప్రత్యేక కార్మిక బృందాలతో పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను వేగవంతం చేస్తున్నామని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ తెలిపారు.సీఎం చంద్రబాబు నాయుడు, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణల ఆదేశాల మేరకు విజయవాడలోని 61వ డివిజను శారదా స్కూల్ ప్రాంతం, శాంతి నగర్, ప్రశాంతి నగర్, వాంబే కాలనీ హెచ్ బ్లాక్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను కమిషనర్ నేతృత్వంలో ఆదివారం కొనసాగించారు. డివిజన్ పరిధిలో కేటాయించిన అన్ని ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధంగా పారిశుధ్య నిర్వహణ చేపట్టి, ఏలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు.

కందుకూరు డిపోకు లాభాలు వచ్చేలా అధికారులు, కార్మికులు సమన్వయంతో పనిచేయాలి :ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు ఆర్టిసి డిపోకు కొత్తగా కేటాయించిన 3 సూపర్ లగ్జరీ సర్వీసులను ప్రారంభించిన కందుకూరు శాసనసభ్యులు లిఇంటూరి నాగేశ్వరరావుఈ సందర్భంగా ఎమ్మెల్యే బస్సును స్వయంగా కొంత దూరం డ్రైవ్ చేశారు. అనంతరం డిపో నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా తిరిగి డిపో వరకు బస్సులను ట్రయిల్ రన్ నిర్వహించగా... ఎమ్మెల్యేతో పాటు అధికారులు, టిడిపి నాయకులు అందులో ప్రయాణించారు. ఈ మూడు బస్సు సర్వీసులను కందుకూరు - హైదరాబాద్ మధ్య నడపనున్నట్లు అధికారులు తెలిపారు.ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు డిపోకు లాభాలు వచ్చేలా అధికారులు, కార్మికులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే అవకాశం ఉన్న రూట్లలో ప్రజలకు వీలుగా బస్సులు నడపాలన్నారు.ఈ సందర్భంగా అధికారులు, యూనియన్ల నాయకులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆర్టీసీ గ్యారేజ్, బస్టాండ్ ఆవరణలో అసంపూర్తిగా ఉన్నచోట సీసీ రోడ్లు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. కోవూరురోడ్డు వైపు నుంచి డ్రైనేజీ వాటర్ బస్టాండ్ లోపలికి చేరుతోందని, అ లీకేజీ ను అరికట్టాలని కోరారు. మహిళా సిబ్బంది కోసం ప్రత్యేక రూము నిర్మించాలన్నారు. అలాగే ఆటోలు, బస్ స్టాండ్ ఆవరణ లోపలికి రావటం వల్ల ఇబ్బందిగా ఉంటుందని డిపో అధికారులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. విజయవాడ, వైజాగ్, బెంగుళూరుకు బస్సు సర్వీసులు పెంచాలని, ఒంగోలు వెళ్లే టూస్టార్ సర్వీసులను కూడా అదనంగా నడపాలని యూనియన్ల నేతలు ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఈ సమస్యలన్నీ సంబంధిత మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డిపో ఇన్చార్జ్ మేనేజర్ శ్రీనివాసరావు, సీఐ ప్రసాద్, ఎంఎఫ్ రాజి, కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, టిడిపి నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, చిలకపాటి మధు, షేక్ రఫీ, కూనం నరేంద్ర, షేక్ సలాం, సవిడిబోయిన వెంకటకృష్ణ, ముచ్చు వేణు, పులి నాగరాజు, మేడా మల్లికార్జున, వడ్డెళ్ళ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు

అంగన్వాడీ కేంద్రాలకు అందని కందిపప్పు..?

విశాలాంధ్ర-ఉదయగిరి : అంగన్వాడీ కేంద్రాలకు నాలుగు నెలల నుంచి కందిపప్పు అందకపోవడంతో తో చిన్నారులు గర్భవతులు బాలింతలు ఇబ్బందులు పడుతున్నారు ఈ సందర్భంగా ఆదివారం మండలంలోని పలువురు చిన్నారుల తల్లిదండ్రులు ప్రజా సంఘాలు వాపోతూ అంగన్వాడీ కేంద్రాలకు గత నాలుగు నెలలుగా కందిపప్పు సరఫరా నిలిచిపోయిందని సంబంధిత అధికారులు పాలకులు మార్చారని వారు వాపోయారు. జిల్లాలోని 12 ప్రాజెక్టుల పరిధిలో 2934 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. వీటిలో లక్ష 25వేలు మంది చిన్నారులు, 25వేలు గర్భవతులు బాలింతలు ఉన్నారన్నారు. వీరికి ప్రతిరోజు మధ్యాహ్నం భోజనంలో కందిపప్పు అందించాల్సి ఉంది. కందిపప్పు సరఫరా లేకపోవడంతో కేంద్రాల్లో ఆకుకూరలతో కాలం వెల్లబుచ్చుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకులు స్పందించి ఆగిన కందిపప్పును సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు.

డాక్టర్ బింధుమీనన్ ఫౌండేషన్ సేవలు భేష్

(మొదటి పేజీ తరువాయి)

అవగాహన కల్పించడంతో పాటూ నరాల ఆరోగ్యాన్నిపెంపొందించడంలో డాక్టర్‌బింధు మీనన్ ఫౌండేషన్ గణనీయమైన పురోగతిని సాధించిందని చెప్పు కొచ్చారు. ప్రధానంగా నిరుపేదలకు వారు నివాసం ఉండే ప్రదేశంలోనే ఉచిత న్యూరాలజీ వైద్య సేవలనుఅందించడమే ధ్యేయంగా ఫౌండేషన్ పనిచేసిందని గుర్తు చేశారు.ఇప్పటి వరకూ గ్రామీణ ప్రాంతాల్లో 250 ఉచిత ఆరోగ్య శిభిరాలు, 248 అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని వివరించారు. ఎక్కడా లేని విధంగా న్యూరాలజీ ఆన్ వీల్స్ పేరుతో తనతో పాటూ నిపుణులైన ఇతర వైద్యులను కూడా నేరుగా రోగుల ఇంటి వద్దకే వెళ్లి ఉచితంగా వైద్య సేవలను అందించామని డాక్టర్ బింధు మీనన్ గుర్తు చేశారు.రానున్న రోజుల్లోఇదికొనసాగుతుందని స్పష్టం చేశారు.అంతే కాకుండా దేశంలో ఎక్కడా లేని విధంగా స్ట్రోక్ ఎపిలెప్సీ, మైగ్రేన్ రోగుల కోసం న్యూరాలాజికల్ మొబైల్ యాప్‌లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. నిరుపేద రోగులకు ఆరోగ్య భరోసాను ఇస్తూ డాక్టర్ బింధు మీనన్ ఫౌండేషన్ నిరంతరాయంగా ముందుకు సాగుతుందని వెల్లడించారు. న్యూరాలజీ సమస్యలు,రోగాలతో బాధపడే నిరుపేదలకు ఉచిత వైద్యం అందాలనే సంకల్పంతో తనను వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న ఫౌండేషన్ ఛైర్మెన్ కెఎంఆర్ నంబియార్, వైస్ ఛైర్మెన్ భార్గవి నంబియార్ లకు డాక్టర్ బింధు మీనన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

వరద ప్రాంతాల్లో సహాయ చర్యలలో కందుకూరు విద్యుత్ శాఖ సిబ్బంది

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : మొన్న జరిగిన విజయవాడ వరద బీభత్యానికి విద్యుత్ సరఫరా లేక ప్రజలు అల్లాడిపోతుంటే ముఖ్యమంత్రి పిలుపుమేరకు కందుకూరు నియోజకవర్గం వ లేటీవారిపాలెం మండలం ఏఈ మధు బాబు కందుకూర్ రూరల్ ఏఈ రాఘవేంద్ర మరియు ఉలవపాడు గుడ్లూరు మండలాల కరెంటు ఏఈలు వారు కూడా విజయవాడ చేరుకొని ఆ వరద నీటిలో యుద్ధ ప్రాతిపదికన కందుకూరు నుంచి 250 మంది సిబ్బంది నూతన ట్రాన్స్ఫర్మర్స్ విద్యుత్ లైన్స్ విద్యుత్ కనెక్షన్స్ మొత్తం మీద ఈ రెండు రోజులలో 9500 వేల విద్యుత్ కనెక్షన్లు ఇప్పించారు కందుకూరు కరెంటు డిపార్ట్మెంట్ వారికి ప్రజల తరపున అభినందనలు.

వరద బాధితులకు 50వేలు విరాళం

విజయవాడ వరద బాధితుల సహాయార్థం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణానికి చెందిన ప్రణవి చిన్నపిల్లలు మరియు కంటి హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ కె.నవీన్ కుమార్, డాక్టర్ ఎన్. ప్రశాంతి గార్లు.... 50 వేల రూపాయల విరాళాన్ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కి చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్స్ దంపతులను ఎమ్మెల్యే అభినందించారు. పేదలకు వైద్య చికిత్స అందించడంలో ఉదారంగా వ్యవహరించాలని వారికి సూచించారు.

ఘనంగా మేరీమాత జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -బిట్రగుంట: బోగోలులో వేంచేసిఉన్న శ్రీవేళాంగిణిమాత జన్మదినవేడుకలు రోమన్ క్యాథలిక్ చర్చ్ ఆలయకమిటీ సభ్యులఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ప్రతిఏటా సెప్టెంబర్ 8వతేదీ నిర్వహించే వేళాంగిణి మాత 'సప్రం ' కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆదివారం ప్రత్యేకజపమాల, పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వేళాంగిణిమాతకు బోగోలు, విశ్వనాధరావుపేట పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. సప్రం కార్య క్రమానికి ముందుగానవ దినాలుగా తొమ్మిది రోజులపాటు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం గ్రామ ఉత్సవం అన్నదానకార్యక్రమాలు నిర్వహించడం పరిపాటిగా వస్తున్నట్లు ఆలయకమిటీ సభ్యులు తెలిపారు.

నెల్లూరు నగరంలో పలు ప్రాంతాలలో వెలిసిన వినాయకుని విగ్రహాల దృశ్యమాలిక

లక్ష ముత్యాలతో ముత్యాల వినాయకుడు
PTG రాజ్ టవర్స్ రేబాల వారి వీధి
స్టోన్ హౌస్ పేట,
నెల్లూరు







కలుజు వద్ద కాలు జారిపడి తలారి మోహన్ దుర్మరణం

బద్దివోలులో వినాయక చవితి పండగ రోజు విషాదం

విశాలాంధ్ర -మనుబోలు : మండలంలోని బద్దెవోలు గ్రామంలో రొయ్యల గుంటకు వెళుతూ ఆ గ్రామ తలారి మోహన్ 60 కాలు జారి పడి కలుజు చెక్కలు ఇరుక్కొని మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులకు సమాచారం అందడంతో మృద్దేహాన్ని పోస్టుమార్టం తరలించారు. తన రొయ్యల గుంటలు వద్దకు శుక్రవారం రాత్రి వెళుతూ కలుజు దాటే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు జారిపడి దక్షిణ వైపుకి పడిపోయాడు.పడిపోయిన మోహన్ కలుజు చెక్కలు ఇరుకుపోవడం తీవ్రంగా గాయపడి చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. మోహన్ మృతి చెందడంతో బద్దెవోలు దళిత వాడలో విషాద మలుపుకుంది. ఈ ప్రమాద ఘటనపై ఎస్ఐ రాకేష్ కేసు మీద చేసిన దర్యాప్తు చేసి విచారిస్తున్నారు.

మా దేవుడు మీరే మాస్టారూ... చింతలదేవి విద్యార్థుల మనోగతం

విశాలాంధ్ర - కొండాపురం : చదవడం అంటే పుస్తకాలే కాదు లోక జ్ఞానమూ సంపాదించుకోవాలని తమలో స్ఫూర్తి నింపారు ఆ ఉపాధ్యాయుడు. ఆయన స్ఫూర్తితో నేడు ప్రతిష్టాత్మక ట్రిపుల్ ఐటీలో చదువుతున్నారు ఆ విద్యార్థులు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆ మాస్టారును తలచుకొని వినమ్రతతో శుభాకాంక్షలు తెలుపుతూ ఉత్తరాలు రాశారు ఆ విద్యార్థులు. ఆ ఉపాధ్యాయుడు కొండాపురం జడ్పీ హైస్కూల్ పూర్వ గణిత ఉపాధ్యాయుడు చల్లా చంద్రశేఖర్ రెడ్డి. ఆ విద్యార్థులు చింతలదేవికి చెందిన నిఖిత ,మానస. వీరు 2022-23 విద్యా సంవత్సరంలో కొండాపురం జడ్పీ హైస్కూల్లో పదో తరగతి చదివారు. పత్రికలు , గ్రంథాలయ పుస్తకాలు చదవడం, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించేలా కృషి చేయడం, భయాన్ని పోగొట్టి పదిమందిలో మాట్లాడే ధైర్యాన్ని కలిగించడం, ట్రిపుల్ ఐటీలో చదివేలా చేసిన మిమ్మల్ని మరువలేమన్నారు. ఇడుపులపాయలో ట్రిపుల్ ఐటి చదువుతున్న విద్యార్థి నిఖిత. మీరు చెప్పిన ప్రతి మాట నన్ను ఎంతో బలంగా మార్చాయి. సరైన ప్రణాళిక, కష్టపడే తత్వం నేర్పించారు. మీరు నేర్పిన పుస్తకాలు చదివే అలవాటుతో నేడు అనేక పుస్తకాలు చదివి జ్ఞానం పెంచుకున్నాను అని తెలిపారు శ్రీకాకుళం ట్రిపుల్ఐటీలో చదువుతున్న మానస. తమకు దారి చూపి తలరాతను మార్చిన ఉపాధ్యాయులను విద్యార్థులు ఎక్కడున్నా ఎప్పటికీ గుర్తుంచుకుంటారు అనేందుకు ఇదే నిదర్శనం. హాట్సాఫ్ టు చంద్రశేఖర్ రెడ్డి. డబుల్ హాట్సాఫ్ టు నిఖిత అండ్ మానస.

రాపూరు మండలంలో ఘనంగా వినాయక చవితి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర -రాపూరు:రాపూరు మండలంలో 72 విఘ్నేశ్వరుని మండపాలకు పోలీస్ అనుమతితో ఏర్పాటు చేసారు. వినాయకచవితి సందర్భంగా శనివారం రాపూరులోని కొత్తపేటి శ్రీనివాస మహల్ దగ్గర 35వ సంవత్సరం ఏర్పాటు చెసిన తాత్కాలిక శ్రీ సిద్ధి వినాయకుని విగ్రహ ప్రతిష్టను కలిమిలి వాసుదేవరావు నాయుడు ప్రారంభించారు.జ్యోతి ప్రజ్వలన గంగి శెట్టి వంశి,డాక్టర్ కందుకూరు మస్తాన్ బాబు,ప్రెగడా రమణ ప్రసాద్‌లు నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం ఉట్టి కార్యక్రమం మెళతాళాల మధ్య ఉట్టి కార్య నిర్వాహకులు రేవూరి వేంకట స్వామి ఇంటి నుంచి గణపతి మప్పా మోరియా అంటు యువత ఉత్సహంతో విగ్రహ మండపం ముందు ఉట్టి కార్యక్రమం నిర్వహించారు. రాపూరులోని శివాలయం ప్రాంగణం 27వ సంవత్సరం 5 రోజులు జరిపే విఘ్నేశ్వరుని చవితి బ్రహ్మోత్సవాల మొదటి రోజు శనివారం విగ్రహం ప్రతిష్ట శకుంతల బోపన్న బిజినెస్ డెవలప్మెంట్ డైరెక్టర్ అబ్బీర్ హాస్పిటల్ మస్కట్‌వారు.జ్యోతి ప్రజ్వలన ఎస్‌బి మేనెజర్ సత్య నారయణ కుటుంబ సభ్యులు నిర్వ హించారు.రెండవ రోజు ఆదివారం ఉదయం గిరాకీ పూజ ఉట్టి మహొ త్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.రాపూరు లోని మద్దుల మడుగులో వెలసిన శ్రీరాధా సమేత శ్రీగోపాలకృష్ణ మందిరం ప్రాంగ ణం ఏర్పాటు చెసిన విఘ్నేశ్వరుని 3 రోజుల బ్రహ్మోత్సవాలలో మొద టి రోజు శనివారం మందిర దర్మకర్తలు శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి విగ్రహ ప్రతిష్ట చేసారు.జ్యోతి ప్రజ్వలన శ్రీకి రెడ్డి వినోదం రెడ్డి,రామరాజు(రాము), కాకులూరు సూర్యనారాయణ రెడ్డి,అళ్ళ అమర్ నాథ్ రెడ్డి నిర్వహించారు.రెండవ రోజు ఆదివారం మధ్యాహ్నం అన్న వితరణ కార్యక్రమం ఉభయ దాతలు సూర్యనారాయణ రెడ్డి,కేతా వేంకటేశ్వరరెడ్డి, బద్వేలి శ్రీధర్ రెడ్డి,లక్కాకుల బాస్కర్, నిర్వహించారు.రాత్రి ఉభయ దాతలు కళ్యాణ్ చక్రవర్తి, గణేష్ రెడ్డి నిర్వహించారు.దాతల దాతృత్వంతో 700 వందల మంది అన్న ప్రసా దాన్ని స్వీకరించారు.

బోగోలులో గణనీయంగా గణనాథుని విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోని మేజర్ పంచాయతీలైన బోగోలు విశ్వనాథరావు పేటలతో పాటు మండలంలోని 16 గ్రామపంచాయతీలలో వాడవాడల గణనాథుని విగ్రహాలు గణనీయంగా ప్రతిష్టించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకునివందల సంఖ్యలో ఏర్పాటుచేసిన విగ్రహాల వద్ద రెండవరోజైన ఆదివారం ప్రత్యేకపూజలు,అభిషేకాలు నిర్వహించారు. పలుచోట్ల అన్నదానకార్యక్రమాలు ఉట్టికొట్టారు.రామస్వామిపాలెంలోని రామలింగేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో స్థానిక నాయకులు ఉచితంగా మట్టివినాయకుని విగ్రహాలు పంపిణీచేశారు. బోగోలు లోని మార్కెట్ వీధి, యాదవపాలెం, రాజావీధి, మణికంఠనగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాలు పలువురినిఆకర్షించాయి. స్థానిక విజయగణపతి దేవస్థానంలోస్వామివారికి విశేష పూజలునిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామగ్రామంలో కోలాహలవాతావరణం నెలకొంది.

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు గా చేవూరు దేవకుమార్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా చేవూరు దేవకుమార్ రెడ్డిని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి లాంచనంగాప్రకటించారు. రాష్ట్రఉపాధ్యక్షుడిగాఉడతావెంకట్రావుయాదవ్ నీనియమించింది.రాష్ట్రవ్యాప్తంగా నూతన కమిటీ ఏర్పాటు చేసినందుకు డిసిసి అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన జవసత్వాలతో పార్టీ బలోపేతం చేసిందుకు అహర్నిశలు కృషి చేస్తానని దేవకుమార్ రెడ్డి తెలిపారు. నెల్లూరు జిల్లా నుండి మరలా నూతనకార్యవర్గాన్నిఏర్పాటు పైజిల్లా కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన చేవూరు దేవకుమార్ రెడ్డి నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడత వెంకట్రావు యాదవ్ జిల్లా నాయకులు మండల నాయకులు మహిళా నాయకులు శుభాకాంక్షలు

తెలియజేశారు.

వాడవాడలా చవితి సంబరాలు

నడింపల్లిలో భారీ గణనాథుని విగ్రహం ఏర్పాటు

భక్తులకు ముమ్మరంగా అన్నదానం

విశాలాంధ్ర- కావలి :కావలి పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో శనివారం నుంచి వినాయక చవితి సంబరాలు ప్రారంభమయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూడా భారీ గణనాథుని విగ్రహాలు ఏర్పాటు చేశారు. కావలి మండలం నడింపల్లి లో భారీ విగ్నేశ్వరుడి విగ్రహం అందరినీ ఆకట్టుకుంటుంది. ఆ గ్రామ ప్రజలంతా ఐక్యంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసి చవితి సంబరాలు నిర్వహిస్తున్నారు. గ్రామంలో పార్టీలకతీతంగా ప్రజలందరూ ఐక్యంగా విగ్రహం ఏర్పాటు చేయడం విశేషం. శనివారం వినాయక చవితి సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం నడింపల్లిలో అన్నదానం చేశారు. గ్రామానికి చెందిన ఓగిరాల సుధాకర్, ఓగిరాల రాంబాబు, అళహరి వెంకట్రావు, నాగ రాజు, ధనుష్, శీలం శ్రీనివాసులు, సురేష్, రమణ, శ్రీను గణేష్ విగ్రహం ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు. సోమవారం స్వామి నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు.

కార్పొరేషన్ కార్యాలయంలో గణనాథుడికి పూజలు

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు కార్పొరేషన్ ఆవరణలో శనివారం వినాయక చవితి పూజలు నిర్వహించారు. గణనాథుడి మట్టి విగ్రహాన్ని కార్పొరేషన్ ఆవరణలో ఏర్పాటు చేశారు. స్వామికి ప్రత్యేకంగా అలంకారం చేసి పూజలు నిర్వహించారు. మేయర్ స్రవంతి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు చేపట్టిన కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, మేనేజర్ హినయతుల్లా తదితరులు పాల్గొన్నారు

ఎట్టికేలకు బాపూజినగర్ డ్రైన్ నిర్మాణం ప్రారంభం

విశాలాంధ్ర-కావలి : నేను ఉన్నా ....కానీయండి అన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాటతో జర జరా సాగుతున్న పనులు ఆదివారం ఐనప్పటికీ ...నిర్మాణ పనులు షురూ.. జర్నలిస్ట్ కాలనీ వాసుల వినతి మేరకు అప్పటి తెదేపా సర్కార్ జనతాపేట వరద కాలువకు అనుసంధానిస్తూ టైల్ ఎండ్ లో డ్రైన్ నిర్మాణానికి కసరత్తు చేశారు. రూ.9 లక్షల అంచనాతో టెండర్లు అనుమతుల ప్రక్రియ పూర్తైయ్యేసరికి ప్రభుత్వమార్పు జరిగింది. పనులు, టెండర్లు రద్దు గత ఎన్నికలకు యేడాదన్నర ముందు మార్పు చేర్పులతో అదే కాలువకు టెండర్లు జరిగినప్పటికీ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ని కాదని వైకాపా నియమిత వ్యక్తి అద్వర్యంలో అరకొరగా పనులుమళ్ళీ తెదేపా సర్కార్ అధికారంలోకి రావడం, ఎమ్మెల్యే అభివృద్ధి పనులపై దృష్టి పెట్టారు. అదే టెండర్ ప్రకారం, అదే నిధులతో పనులు పూర్తి చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు బాపూజీ నగర్ వాసులు కావ్య కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు.

వినాయకుని మండపం వద్ద భారీ అన్నదానం

విశాలాంధ్ర-మనుబోలు :మండల కేంద్రంలోని కేఆర్ పురం రామాలయం సందులోని వినాయక మండపం వద్ద వినాయక ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానాన్ని ఆదివారం నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయ దాతలుగా ఆనాల వెంకటేశ్వర్లు అన్నపూర్ణమ్మ దంపతులు వ్యవహరించారు.

గణనాథుని సేవలో సిఐ రాంబాబు, యస్ఐ రాకేష్

విశాలాంధ్ర -మనుబోలు: పొదలకూరు సిఐ రాంబాబు మనుబోలు ఎస్ఐ రాకేష్ శనివారం గణనాథుని సేవలో తరించారు. మనుబోలు కేఆర్ పురం పిడూరు రోడ్డు సెంటర్లో కాలనీలో భారీ వినాయకున్ని ప్రతిష్ఠించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సిఐ, యస్ఐలు స్వామి వారి ఆశీస్సులు పొందారు. వారు మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పండుగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు.

ఘనంగా స్వాతి నక్షత్ర వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో ఆదివారం స్వామి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహస్వామికి ఉదయం 4గంటలకు సుప్రభాత సేవ,గోపూజ, బింది తీర్థం అనంతరం మూల మూర్తికి విశేష పంచామృత అభిషేకం ఉద యం 5-గంటలకు నిజ రూపదర్శనం 6:30-గంటల నుండి స్వామి వారికి చందనాలంకారంలో భక్తులకు స్వా మి వార్లను భక్తులు నేత్రానందంగా దర్శించుకోన్నారు. ఉదయం 9 గంటలకు శాంతిహోమం,11-గంటలకు కళ్యాణోత్సవం మధ్యాహ్నం1గంటలకు అన్నధానం,సాయంత్రం 6గంట లకు బంగారు గరుడసేవ అత్యంత వైభవంగా ఆలయ ఉపకమిషనర్ కార్య నిర్వహకులు కెవి సాగర్ బాబు పర్వేక్షణలో సిబ్బందితో భక్తుల కు ఎటువంటి లోటు పాట్లు కలగ కుండా భక్తులకు సేవలందించారు.

మార్జిన్‌కి మట్టి తోలండి

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రాన్ని ఉలవపాడు లోని ప్రధాన దారియైన తాసిల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ఉన్న సిమెంట్ రోడ్డుకు ఇరువైపులా మార్జిన్ లేకపోవడంతో రోడ్డు ఎత్తుగా ఉండి వాహనదారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు ముసలి ముతక రోడ్డు దాటవలసి వచ్చినప్పుడు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ తరచుగా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి కావున అధికారులు స్పందించి రోడ్డు ఇరువైపులా మార్జిన్ తోలించకపోతే మరిన్ని ప్రమాదాలు జరిగా అవకాశాలు ఉన్నాయని పలువురు వాపోతున్నారు ఇకనైనా మండల అధికారులు స్పందించి రోడ్డు వైపుల మార్జిన్లో మేరకమట్టి తోలించాలని స్థానికులు కోరుకుంటున్నారు

గణనాధునికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -మనుబోలు:వినాయక చవితి సందర్భంగా మనుబోలు గ్రామంలోని పలుకూడళ్ళలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాల్లో గణనాథునికి శనివారం రాత్రి వైభవంగా పూజలు నిర్వహించారు. శ్రీ షిరిడి సాయిబాబా మందిరం వద్ద ఏర్పాటుచేసిన మండపం వద్ద అర్చకులు శ్రీనివాసులు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఇక్కడ జరిగిన కార్యక్రమాలకు ఉభయ దాతలుగా మనుబోలు గ్రామానికి చెందిన అన్నాబత్తిన సురేష్,చిట్టెమ్మ దంపతులు వీరి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విగ్నేశ్వరుని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి- కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమి షనర్ సూర్యతేజ ఆకాంక్షించారు. సోమవారం నాడు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెం టర్ మీటింగ్ హాల్ లో ఉదయం 10.00 గంటలకు జరిగే కార్యక్రమంలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం కార్యా లయంలో కమీషనర్‌ను నేరుగా కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందుకున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని కృషి చేస్తామని కమీషనర్ తెలిపారు.

విద్యయే ఉజ్వల భవిష్యత్తు...సామాజికవేత్త మాలకొండ రెడ్డి

విశాలాంధ్ర -కావలి : సమాజంలో నిరుపేదలకి విద్యయే ఉజ్వల భవి ష్యత్తు అని లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా కావలి పట్టణంలోని ముసునూరు గిరిజన కాలనీలోని కొత్త గిరి జన కాలనీలో అంతర్జాతీయ అక్షరాస్య దినోత్సవంను ఆదివారం నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న లోకదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో క్షేత్రస్థాయిలో నిరు పేదలుగా జీవిస్తున్న యానాది గిరిజనుల బిడ్డలు బడిబయట తిరగకుండా పాఠశాలలో విద్యను అభ్యసించాలని కోరినారుబాల్య వివాహాలు నిర్వహించకుండా విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాల్లో జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరినారు గిరిజన బాల బాలికలకు విద్యను అందించడం సామాజిక బాధ్యత అని కొనియాడారు ముఖ్యంగా గిరిజన తల్లిదండ్రులు విద్యపై అవగాహన పెంచుకొని బిడ్డలను బాల కార్మికులుగా మార్చకుండా గిరిజన గురుకుల పాఠశాలలో చేర్పించి వారి భవిష్యత్తును మార్చాల్సిన అవసరం ఉందని కోరినారు ఈ కార్యక్రమంలో మహిళలు లక్ష్మీ పి రత్నకుమారి పిల్లలు పాల్గొన్నారు.

వరద బాధితులకు లక్ష విరాళం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : విజయవాడలో వరదల కారణంగా నష్టపోయిన వారికి సాయమందించేందుకు మున్సిపల్ కాంట్రాక్టర్లు ముందుకొచ్చారు. మొత్తం లక్ష రూపాయల విరాళాన్ని, చెక్కు రూపంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ఈరోజు అందించారు.నల్లూరి సుబ్బారావు, రావూరి రామకోటయ్య, గడ్డం మాలకొండయ్య, వడ్డివల్లి వెంకట్రావు, రావి వెంకటేశ్వర్లు, దారం మాల్యాద్రి, పెట్లూరి సుబ్బారావు, గొంది నరసిం గరావు, పొడపాటి నాగేశ్వరరావులు 10 వేలు రూపాయలు చొప్పున విరాళం ఇచ్చారు. కంద్రా నరసయ్య, రావి శ్రీనులు 5 వేలు చొప్పున సాయం అందించారు. వీరందరిని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అభినందించారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జీతాలు ఇవ్వండి సార్

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఆరు నెలలు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కార్మికులు వాపోయారు. అప్పులు చేసి కుటుంబాలు పోషించుకునే స్థితి లేని వారు వస్తువులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు ప్రతినెల రూ.16 వేలు జీతానికి గాను రూ.12 వేలే చెల్లిస్తున్నారని ఆరోపించారు. గత మూడేళ్లుగా పీఎఫ్, ఈఎస్ఐ నగదు ఇవ్వడం లేదన్నారు. జిల్లా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ముంపు ప్రాంతాల్లోని వరద బాధితులకు అండగా " సంయుక్త సేవా సంస్థ "

విశాలాంధ్ర -కావలి : సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో దాతలు సహకారంతో విజయవాడ వరద కారణంగా ముంపునకు గురైన సముద్ర తీరానికి సమీపంలో ఉన్న ముంపు ప్రాంతాలైన పెదలంక,పెసరలంక,మధ్యగుడు, కిష్కింధ పాలెంలోని వరద బాధితులకు ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకూ అన్నదానం, పాలు, మజ్జిగ, బ్రెడ్ ప్యాకెట్స్, బిస్కెట్ ప్యాకెట్లు, సైబాల్ డబ్బాలు, చిన్న పిల్లలకు డైపర్లు, మహిళలకు స్టేఫ్రీలు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, కార్తీక్ ఫౌండేషన్ ఫౌండర్ కార్తీక్ వారి శిష్యులు పాల్గొని సేవలు అందించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ వరదల కారణంగా సర్వం కోల్పోయిన వరద బాధితుల పరిస్థితి చూస్తుంటే ఎంతో బాదేస్తుందని తెలిపారు.వరద కారణంగా పంటలు పూర్తిగా నష్టపోవడమే కాకుం డా పిల్లల భవిష్యత్తుకు అవసరమైన సర్టిఫికేట్స్ మొత్తం పనికి రాకుండా పోవడం పట్ల వరద బాదితులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు.వరద బాధితులకు సేవలందించాననే సంతోషం కన్నా వరద ప్రభావం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలను చూస్తే బాదేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్విరామంగా తమ సంస్థ సేవలు అందించడం జరిగిందని తెలిపారు.లంక గ్రామాల్లోకి తమ వాహనం వరద ప్రవాహం కారణంగా వెళ్ళలేక పోవడంతో అక్కడ నుంచి ట్రాక్టర్లో వెళ్లి వరద బాధితులకు సేవలు అందించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఈ రోజు వరద బాధితులకు సాయం అందజేసిన సంయుక్త సేవా సంస్థ గుప్త దాతకి, మిగిలిన దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. అలాగే లంక గ్రామాల్లో సేవలందించేందుకు మాకు తోడుగా నిలిచిన కార్తీక్ ఫౌండేషన్ ఫౌండర్ కార్తీక్‌కి వారి టీంకి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

వినాయక విగ్రహాలకు మన్నేటి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక మండలంలోని పలు గ్రామాల నెల కొల్పిన వినాయకుడి గ్రహాలకు మన ఫౌండేషన్ అధినేత రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఆర్థిక సాయం శనివారం అందజేశారు. ఈ నగదును ఆయా గ్రామాల ప్రజలకు మన ఫౌండేషన్ సభ్యులు, టిడిపి నాయకులు కలిసి అందజేశారు. ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ, ఉదయగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కాకర్ల సురేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఆశీస్సులతో వినాయక చవితి చందా అందజేయడం జరిగిందని అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం గ్రామాల అభివృద్ధి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు మన ఫౌండేషన్ తరఫున చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి చరస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే వినాయక చవితి చందా లు కూడా అందించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇంకా మరెన్నో అభివృద్ధి సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా మన్నేటి వెంకటరెడ్డి కుటుంబ సభ్యులకు ఉండాలని గణపతిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మన ఫౌండేషన్ సభ్యులు, టిడిపి నాయకులు, వినాయక విగ్రహాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నగరంలో ఘనంగా వినాయక చతుర్థి వేడుకలు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : నగరంలో శనివారం వినాయక చతుర్థి (చవితి) పండుగ సందర్భంగా ఉత్సవ వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. కాపు వీధి, గాంధీ బొమ్మ సెంటర్, శివాజీ సెంటర్, బాలాజీ నగర్, ఓల్డ్ జిల్లా పరిషత్, కోటమిట్ట, వేదాయపాలెం తదితర కూడళ్ళులో పండుగ సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర స్వామి విగ్రహ ప్రతి మలను ఏర్పాటు చేసి పండుగ వేడుకలను ప్రారంభించారు. ఆయా కూడళ్ళ మండపాలలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర స్వామికి తెల్లవారుజాము నుంచి కమిటీల నిర్వాహకులు శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించారు. శ్రీ విఘ్నేశ్వర స్వామి విగ్రహాలను భక్తులు కనులారా చూసి దర్శించుకొని, పూజా కార్యక్రమాలలో పాల్గొని మొక్కులు తీర్చుకు న్నారు. అనంతరం ఉట్టి కార్యక్రమాన్ని కోలాహలంగా నిర్వహించారు.

దొంగతనం కేసును చేదించిన పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : కందుకూరు చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 24 గంటల్లోనే గాయత్రి జ్యువెలరీలో దొంగతనం చేసిన దొంగను పట్టుకుని రికవరీ చేయడంలో ప్రత్యేక చొరవ తీసుకుని ముఖ్యపాత్ర పోషించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి, నెల్లూరు ఎస్పీ కృష్ణ కాంత్ కి, కందుకూరు డిఎస్పి ఏ శ్రీనివాసులు కి, సీఐకే వెంకటేశ్వరరావు రూరల్ ఎస్సై బాలు మహేందర్ నాయక్ పోలీస్ సిబ్బందికి కందుకూరు ఆర్యవైశ్యుల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండలంలో పలుచోట్ల ఘనంగా వినాయక చవితి వేడుకలు జరిగాయి. పంటపాలెంలో భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి పార్టీలకతీతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆలపాక సీనయ్య, గ్రామస్తులు జంగారెడ్డి, పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, పల్లం రెడ్డి శ్రీధర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్యాం ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే బ్రహ్మదేవంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పార్టీలకతీతంగా స్థానిక అధికార, ప్రతిపక్ష నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముత్తుకూరులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద స్థానికులు, నాయకులు, పలు పార్టీల కార్యకర్తల సైతం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితికి ప్రధానంగా అధిక సంఖ్యలో ప్యారిస్ ఆఫ్ ప్లాస్టర్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఇలలో చేసుకొనే చిన్నపాటి విగ్రహాలను సైతం ప్యారిస్ ప్లాస్టర్ తో తయారు చేశారు. అలాగే కృష్ణపట్నం గ్రామం లో ఉన్న సముద్ర తీరంలో భారీ విగ్రహాలను నిమజ్జనం చేసే కార్యక్రమం జరుగుతున్నడంతో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.